ప్రజాశక్తి

బుధవారం 29 అక్టోబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నిరంతర విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి -నెల్లూరు :తుఫాన్ వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగ కుండా ప్రతి జిల్లాలలో చీఫ్ ఇంజనీర్ల క్యాడర్లో ఉన్న వ్యక్తులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిం దని ఏపీ ఎస్పీడీసీఎల్ ,చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. మొంథా తుఫాన్ సందర్భంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాను పరిశీలించుటలో భాగంగా తిరుపతి పర్యటన అనంతరం మంగళవారంఆయన నగరానికి చేరుకున్నారు. కలెక్టర్ కార్యాలయం లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూము సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం తొమ్మిది జిల్లాలు ఉన్నాయని తీర ప్రాంతా జిల్లాలైన తిరుపతి ,నెల్లూరు జిల్లాలో నేడు పర్యటించ డం జరిగిందన్నారు. నెల్లూరులో ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది అని తెలిపారు. అన్ని సబ్ స్టేషన్లలో ఆసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నమోదు కాలేదని, ఈరోజు మధ్యాహ్నం నుంచి రేపటి వరకు చాలా క్రూషియల్ పీరియడ్ అయినందున విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

'మొంథా'తో జనజీవనం అస్తవ్యస్తం

బంగాళఖాతంలో మొంథా తుపాన్‌తో జిల్లా వ్యాపితంగా భారీవర్షాలు కురిశాయి. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపని వర్షం కురిసింది..నెల్లూరు నగరంతోపాటు, పలు ప్రాంతాల్లోకి నీరు వచ్చింది...జిల్లా వ్యాపితంగా 144 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో 40 కేంద్రాల్లో సుమారు రెండు వేల మంది ప్రజలను ఉంచారు. ప్రత్యేక అధికారి యువరాజ్, కలెక్టర్ హిమాన్షుశుక్లా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు..సిపిఎం నాయకులు నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు..ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి భోజనం, దుప్పట్లు పంపిణీ చేశారు..సోమశిలలో నీరు 35 క్యూసెక్కులు వస్తుండగా, 33 వేలు బయటకు వదులుతున్నారు...నేడూ భారీ వర్షాలు ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. నేడూ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

- ఇళ్లలోకి నీరు..విరిగిపడ్డ చెట్లు
- నేడూ భారీ వర్షం
- 2 వేల మంది పునరావాస కేంద్రాల్లో
- నేడూ విద్యాసంస్థలకు సెలవు
- స్పెషల్ ఆఫీస్, కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ
- సహాయ సేవల్లో ప్రజాప్రతినిధులు

మాగుంట లేవుట్‌లో వర్షపు నీరు దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మొంథా తుపాన్ కారణంగా మంగళవారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా ఎడతెరపివర్షాలు కురుస్తున్నాయి. రాత్రి 10 గంటలకు మచిలీపట్నం- కాకినాడు మధ్య తుపాన్ తీరం దాటుతుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావం వల్ల మంగళవారం రాత్రి నుంచి జిల్లా వ్యాపితంగా భారీ వర్షాలు కురిశాయి. ఆత్మకూరు నియోజకవర్గంలో రామానాయుడుపల్లికి చెందిన ఏడో తరగతి విద్యార్థి కోనంకి తేజ వాగులో పడి మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం ఆ బాలుడు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బాలాజీ నగర్‌లోని 16వ వీధిలో విద్యుత్ స్తంభం కూలిపోయింది. 14వ డివిజన్‌లో చెట్లు, కరెంట్ స్తంభాలు, ఒక ట్రాన్స్‌ఫారం పడిపోయాయి. నగరంలోని పెద్ద బజార్ , తదితర ప్రాంతాల్లో చెట్లు పడ్డాయి. నెల్లూరు నగరంలోని రోడ్లపై ఎక్కడికక్కడే నీరు నిలిచాయి. జాతీయ రహదారిపై చెముడుగుంట వద్ద గంటపాటు వర్షంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎస్‌పి అజితా జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. జిల్లా వ్యాపితంగా పోలీసులు సేవా కార్యక్రమాల్లో ఉన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా ఎపిడిసిఎల్ సిఎండితో టి. శివశంకర్ కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో కలిసి విద్యుత్ సరఫరాను సమీక్షించారు. ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుపాన్ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఎ ఎస్ అధికారి ఎన్. యువరాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుపాను పునరావాస కేంద్రాల్లోని వసతుల గురించి అధికారుల ద్వారానే కాకుండా, అందులో ఆశ్రయం పొందుతున్న వారితో నేరుగా మాట్లాడారు. మంచినీటి సౌకర్యం, అల్పాహారం, భోజన వసతి, పాలు తదితర వసతులు అందుతున్న వైనం గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ హిమాన్షు శుక్లా భారీ వర్షాలు నమోదవుతున్న పరిస్థితుల్లో జిల్లాలో ఎటువంటి నష్టం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. నేడూ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

79 మిమి వర్షపాతం...!

మొంథా తుపాన్ కారణంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు 79 మిమి వర్షపాతం నమోదైంది. కొడవలూరు, కావలి, దగదర్తి, జలదంకి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, గుడ్లూరులో 104 నుంచి 145 మిమి వర్షపాతం నమోదైంది. తపాన్ తీరం దాటడంతో మంగళవారం రాత్రి నుంచి భారీ నుంచి అతిబారీ వర్షాలు నమోదయ్యాయి.

నగరంలో చెట్లు పడిపోయిన దృశ్యం

స్పందించిన ప్రజా ప్రతినిధులు

తుపాన్ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల నేతలు స్పందించారు. సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తోటపల్లి గూడూరు మండలంలోని చెన్నపల్లిపాళెం హైస్కూలు, చింతోపు, నరుకూరు ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. దుప్పట్లు, భోజనం, బిస్కెట్లు పంపిణీ చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు . మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో కనుపూరు కాలువ పరిధిలో పర్యటంచారు. ఏ సమస్య వచ్చినా తమ కార్యాలయానికి ఫోన్ చేయాలని చెప్పారు. కోవూరు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి పలు కేంద్రాల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలో ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి నగరంలో నాలుగు వేల మందికి భోజనాలు, పట్టలు, అందజేశారు. సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసుల ఆధ్వర్యంలో గాంధీ గిరిజనకాలనీలో దుప్పట్లు పంపిణీ చేశారు. డివైఎఫ్‌ఐ నాయకులు పలు కేంద్రాల్లో పర్యటించి ధైర్యం చెప్పారు..

పునరావాస కేంద్రాల్లో మెరుగైన వసతులు

ప్రజాశక్తి -నెల్లూరు

తుపాన్ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐ ఎ ఎస్ అధికారి ఎన్. యువరాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను పునరావాస కేంద్రాల్లోని వసతుల గురించి అధికారుల ద్వారానే కాకుండా, అందులో ఆశ్రయం పొందుతున్న వారితో నేరుగా మాట్లాడారు. మంచినీటి సౌకర్యం, అల్పాహారం, భోజన వసతి, పాలు తదితర వసతులు అందుతున్న వైనం గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకు న్నారు.ఎవరూ అధైర్య పడవద్దని, ప్రభుత్వం మీకు అన్ని విధాల అండగా ఉంటుందని ప్రత్యేకాధికారి యువరాజ్ తెలిపారుకలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, భారీ వర్షాలు నమోదవుతున్న పరిస్థితుల్లో జిల్లాలో ఎటువంటి నష్టం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు గండ్లు పడే అవకాశం ఉంటే పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షానికి పూర్తిగా నిండిన చెరువుల వద్ద పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు గస్తీ ఉంటూ సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. చెరువులకు గండ్లుపడే అవకాశం ఉండే లోతట్టు ప్రాంతాల ప్రజలను సమీపంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పరిధిలోని అన్ని పునరావాస కేంద్రాలలో తలదా చుకుంటున్న పసిబిడ్డలు, బాధితులకు పాలు మంచి నీరు చలికి కప్పుకోవడానికి దుప్పట్లు లేక తీవ్ర ఇబ్బంద లు ఎదుర్కొంటున్నారని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం 53వ డివిజన్ పరిధిలోని గాంధీ గిరిజన కాలనీ, వెంకటేశ్వరపురం,15 వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, గాంధీకి గిరిజన కాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సిపిఎం నగర కమిటీ సభ్యులు పరిశీలించారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన బాధితులకు పాలు, మంచినీరు,దుప్పట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న కుటుంబాలు పక్కా ఇళ్లు నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు కత్తి పద్మ ఎన్.వి.సుబ్బమ్మ,కెవి రమణారెడ్డి, అల్లంపాటి శ్రీనివాసులురెడ్డి డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు జగదీష్, నాయకులు అజిత్, సమీర్, రాంబాబు, వసంతమ్మ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు

నగర నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీలో ఎలిమెంటరీ స్కూల్లో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, కత్తి పద్మ, స్థానిక నాయకులు బయన్న రసూల్ షాహిన్, అజిత్, సమీర్, హర్షవర్ధన్,షీరిన్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దశ్యం

సాయి ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నరసింహారావు

సాయి ప్రసాద్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - లింగసముద్రం

శ్రీకాళహస్తి దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఎన్నికైన జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ ని మండల జనసేన పార్టీ అధ్యక్షులు అంగులూరి నరసింహారావు మర్యాద పూర్వకముగా కలిశారు. చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు

మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ అఫ్ మైనారిటీస్ వారి ద్వారా నిరుద్యోగ మైనారిటీస్ నిరుద్యోగులకు ఎస్ ఐ, కానిస్టేబుల్, టెట్, డిఎస్ సి పోటీ పరీక్షలకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వార ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర షేక్.హైఫా ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9849901154, 9000774858 8978521854 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన అండర్-19 బాల బాలికల రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలను కడప జిల్లాలో నిర్వహించగ జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించిచారు. వచ్చేనెలలో జమ్మూ కాశ్మీర్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు పలువురు ఎంపిక అయ్యారని రాష్ట్ర తైక్వాండో వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్కే అబ్దుల్ సలాం తెలియజేశారు.

రూముల నిర్మాణానికి ఆటంకం లేదు..

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీఅంకమ్మ తల్లి అమ్మవారిఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల శాశ్వత రూముల నిర్మాణానికి ఎటువంటి ఆటంకం లేదని ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్తీక్ తెలిపారు.ఆలయ ప్రాగణంలో శాస్విత కట్టడాలు చేయగోడదని కోర్టు తీర్పు వచ్చిందని షోషల్ మీడియాలో వచ్చిన వార్తకి స్పందిసూ ఈవో వివరణ ఇచ్చారు. ఎ.మీడియా కధనాలను చూసి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

విస్తారంగా వర్షాలు

పొంగిన వాగులు -నిలిచిన రాకపోకలు

గుడ్లూరు మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఉప్పుటేరు

ప్రజాశక్తి - లింగసముద్రం

తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయి మంగళవారం మధ్య రాత్రి నుండి విరామం లేకుండా వాన పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలోని ఎస్టీ కాలనీలో వర్షాపు నీరు ఇళ్ల మధ్యలోకి వెళ్లడంతో ఎంఈఓ కనపర్తి మాల్యాద్రి స్పందించి వెంటనే జెసిబి ని ఏర్పాటు చేసి నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు ఎస్టీ కాలనీని పరిశీలించారు. పెద్దపవని బస్టాండ్ సమీపంలో రోడ్డుకు అడ్డంగా వేపచెట్టు గాలివానకి పడిపోవడంతో పెద్దపవని కావలికి మధ్య సుమారు గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో టిడిపి నాయకులు షేక్ రఫీ జెసిబి తో వేప చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.పెద్దపవని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసులు ఎంఈఓ మాల్యాద్రి పరిశీలించారు. మండలంలో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ అన్ని ఏర్పాట్లు చేసామని ఎంపీడీవో చెప్పారు. గ్రామాలలో తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షాలకి ఇబ్బందికర పరిస్థితులు ఏమైనా ఉంటే వెంటనే తెలియజేయాలని చెప్పారు.

'రాళ్లపాడు'లోకి పెరిగిన వరద ఉధృతి

తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు రావడంతో సోమవారం అర్ధరాత్రి ఒక గేటు ఎత్తి వెయ్యి క్యూసెక్కుల నీటిని మన్నేరుకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు డి.ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోనికి వరద ఉథతి ఎక్కువగా ఉండడంతో మరో గేటును కూడా ఎత్తి రెండు గేట్ల ద్వారా రెండువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు.ఆ సమయంలో ప్రాజెక్టులోనికి మూడువేల క్యూసెక్కులు నీరు వస్తుందని తెలిపారు.నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మంగళవారం సాయంత్రం మూడో గేటును కూడా ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మన్నేరు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్ట్ లోనికి వరద ఉథతి ఎక్కువైనప్పుడు నీటిని మన్నేరుకు విడుదల చేస్తామని తెలియజేశారు.

ఆహార పొట్లాలు పంపిణీ

మొంతా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు గారి ఆదేశాలతో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని సింగరపాలెం లో ఉన్న పాముల వాళ్లకి ఆహార ప్యాకెట్లను అందజేశారు. మంగళవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లల్లో నుంచి బయటికి రాలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ఆహార ప్యాకెట్లను తయారు చేయించి వీటిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం,టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి,,తిమ్మారెడ్డి పాలెం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మల్యాద్రి,గనకనపల్లి బాల నారాయణ, షేక్ ఫరేష్,తదితరులు అందజేశారు.

మహిళకు గాయాలు

ఇంటి గోడ పడిపోయి మహిళకు గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండలంలోని వీరరాఘవునికోట పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమినేని విజయమ్మ ఇంటిలోని సగభాగం గోడ పడిపోయింది.ఆ సమయంలో ఇంటిలోనే ఉన్న విజయమ్మపై గోడ పడడంతో తలకి దెబ్బ తగిలింది. దీంతో ఆమెను బంధువులు విఆర్ కూడా తీసుకువెళ్లి చికిత్స చేయించి తలకు కట్టు కట్టించారు.గోడ పడిపోవడంతో సామాన్లు, ఇంట్లోనే వస్తువులు దెబ్బతిన్నాయి. వర్షపు నీరు ఇంట్లోకి వచ్చి పూర్తిగా వస్తువులు, దుస్తులు తడిచిపోయాయి.

బాధితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పాడపాటి సుధాకర్

కందుకూరు నియోజకవర్గంలో రోడ్డపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

ప్రజాశక్తి -నెల్లూరు

విపత్కర వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పునరావాస కేంద్రాలు, ఆస్పత్రులకు తాగునీటి సరఫరా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎపి ఎస్‌పిడిసిఎల్ అధికా రులు తెలిపారు. మంగళవారం చీఫ్ జనరల్ మేనేజర్ జె. రమణా దేవి , జనరల్ మేనేజర్ వి. విజయన్ కావలి డివిజన్ పరిధిలోని సముద్ర తీరప్రాంత గ్రామాలైన ఇస్కపల్లి, వడ్డిపాలెం, తుమ్మలపెంట పరిసర ప్రాంతాల లోని సబ్‌స్టేషన్లు, పునరావాస కేంద్రాలను సందర్శించి విద్యుత్ సరఫరా స్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర, రవి కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గాయత్రి, జెడ్.రాయ్, శ్రీనివాసులు రెడ్డి, వసంత రావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు వైద్యసేవలు

మొంథా తుఫాన్ బాధితులకు అవసరమైన ప్రాథమిక వైద్య సాయం అందించాలని పిఎంపి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. మంగళవారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసి యేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో పొదలకూరురోడ్, సంజయ్ గాంధీనగర్ లోని శ్రీలక్ష్మీ సాయి ప్రధమ చికిత్స లయం నందు అత్యవసర సమావేశం నిర్వహించారు.

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్

భారీ వర్షాలకు గుడ్లూరు మండలంలోని వాగులు పొంగాయి. గుడ్లూరు నుండి కావలి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న దున్నపోతుల వాగు పొంగింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. గుడ్లూరు నుంచి చెమిడిదిపాడు గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న ఎలికేరు వాగు.పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్న కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.గుడ్లూరు నుండి బసిరెడ్డి పాలెం వెళ్లే మార్గమధ్యంలో ఉన్న ఉప్పుటేరు కూడా తీవ్రంగా ఉధతంగా ప్రవహిస్తున్న కారణంగా అక్కడ కూడా పూర్తిస్థాయిలో రాకపోకలు నిలిచిపోయాయి.

ప్రజాశక్తి - ఉలవపాడు

మొంథా తుపాన్ సందర్భంగా ఉలవపాడు మండలం లోని సుబ్బరాయుడు సత్రం చాకిచర్ల తూర్పు, పడమర సంఘాలను మంగళవారం కందుకూరు డి.ఎస్. పి బాలసుబ్రమణ్యం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తీర ప్రాంత తుఫాన్ బాధితులను కలిసి పరామర్శించారు వారికి అందుతున్న సహాయ కార్యక్రమంలో గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాలు ,తీర ప్రాంతాల గ్రామాల నుండి 150 మంది ప్రజలను పునరావాస కేంద్రాలకు ,చాకిచర్ల తుఫాన్ షెల్టర్ లకు తరలించినట్లు ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు.

ప్రజాశక్తి-కందుకూరు

మొంథా తుఫాను నేపథ్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలమేరకు కందుకూరు ప్రాతాలలో టిడిపి నేతలు,కార్యకర్తలు సహాయక చర్చలు చేపట్టారు. కందుకూరు పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర టిడిపి నేతలు మంగళవారం పర్యటించారు. కందుకూరు పట్టణంలోని టి.ఆర్.ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వం బాధితులకు ఏర్పాటు చేసిన సహాయ కార్యక్రమాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.

వైసిపి నాయకుల పరామర్శ

కందుకూరు మున్సిపాలిటీ పరిదిలోని ఒకటో వార్డులో తుఫాన్ నేపథ్యంలో వైసీపీ నాయకులు మంగళవారం పరిశీలించడం జరిగింది.పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. ఎస్టి కాలనీలో దిగువ ప్రాంతంలో ఉన్న ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం అధికారులు వచ్చి మీకు భోజనాల ఏర్పాటు చేస్తామని చెప్పి వెళ్లారు కానీ ఇప్పటివరకు అయినా భోజనాలు తీసుకొనిరాలేదని మాకు చెప్పారన్నారు. కనీసం వారిని పునరావస కేంద్రాలకు తరలించే విధంగా చర్యలను చేపట్టాలని వారు కోరారు.ఈ కర్యక్రమంలో వైసిపి కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,నాయకులు గణేశం గంగిరెడ్డి, నగల్ల నారయ్య, షేక్ రహీం,కానాల శివ ప్రసాద్,శ్రీను,రామారావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో..

రాళ్లపాడు ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసిన దృశ్యం

రూ.60వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం కచ్చేరిమిట్టలో 'మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ' నిర్వహణలో ఉన్న బ్లెస్డ్ హోమ్‌కు అంతర్జాతీయ పారిశ్రామిక వేత్త కండే వెంకటేశ్వర్లు అత్త శనికల అరుణ జ్ఞాపకార్థం సందర్భంగా రూ.60వేల చెక్కును బ్లెస్డ్ హోమ్‌కు వితరణగా అందజేశారు. అంతేకాకుండా హోమ్‌లోని పిల్లలందరితో కలిసి మంగళవారం ప్రేమవిందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మనసుపెట్టి ఇష్టంతో 20ఏళ్లు కష్టపడి చదివితే తరువాత జీవితాంతం సుఖంగా సంతోషంగా జీవించగలరని హితవు పలికారు. మీకోసం సంస్థ ఏర్పాటు చేసిన బ్లెస్డ్ హోమ్ లాంటి హోమ్‌లోనే తానూ కష్టపడిచదువుకొని, ఈరోజు దేశ విదేశాలలో పరిశ్రమలు స్థాపించగలిగానని తెలియజేశారు. మీకోసం సేవా సంస్థ ఫౌండర్ దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ కండే వెంకటేశ్వర్లు తన కుటుంబంలో ఏ కార్యక్రమం జరిగినా మీకోసం సేవాసంస్థకు తగిన సహాయాన్ని సహకారాన్ని అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటారని, విద్యను ప్రోత్సహించే క్రమంలో విద్యార్థులపై తనకున్న మక్కువను వెల కట్టలేమని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులందరూ దయాగుణం కలిగిన సేవా తత్పురులని కొనియాడారు. కార్యక్రమంలో కండే కుటుంబ సభ్యులు అలాగే కండే మిత్రులు తహశీల్దార్ ఎం.నరేష్, వై.దాసు, సంస్థ కోఆర్డినేటర్ డానియేల్ బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

మగ్గంలో చేరిన నీరు

పునరావస కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని కోలగట్ల వీర్లగుడిపాడు గ్రామాలలో గిరిజనులను పునరావస కేంద్రాలకు ఏర్పాటు చేసి తహశీల్దార్ సోమ్లా నాయక్ మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారి సమస్యలను తెలుసుకుంటున్న అధికార యంత్రాంగం పెన్నా నది పక్కనే ఉన్న గ్రామాలను అధికారులు గంట గంటకు సందర్శించి పరిశీలిస్తున్నారు. సంగం చేనేత కార్మికుల మగ్గాల గుంటల్లోకి నీరు శాతంతో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు సుమారు నెలరోజులు పాటు వారు ఉపాధి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేనేత కార్మికులు రెక్కలాడితే డొక్కా పరిస్థితి ఉంది. ఈ విషయంపై ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరుకుంటున్నారు.

సిఐ సహాయక చర్యలు

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు మంగళ వారం విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టారు. మొంథా తుపాను ధాటికి కురుస్తున్న వర్షాలలో నివాసాల్లోకి రోడ్ల పైకి వర్షపు నీరు విపరీతంగా చేరుకున్నాయి. ఈ సందర్భంలో రూరల్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బుడంగుంట ఎస్‌టి కాలనీ వాసులను అంగన్‌వాడీ కేంద్రానికి తరలించారు. మద్దూరుపాడు టిడ్కో గృహాల వద్ద నిలిచిన నీటిని, మద్దూరుపాడు సర్వీసు రోడ్లపై నిండుకున్న నీటిని జెసిబిని తెప్పించి వరద నీటిని మళ్లించే చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా తుపాను ప్రాంత బాధితులు సిఐకి కావలి రూరల్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

ఉధృతంగా 'కాటేపల్లి వాగు'

ప్రజాశక్తి-వింజమూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వింజమూరు మండల పరిధిలోని కాటేపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రయాణికులు ఇది గమనించకుండా వాహనాలు ద్వారా వెళ్లే వారికి సైకిళ్ల పాదాచార్యులకి పలు హెచ్చరికలను తెలియజేస్తున్నారు. వాగు పూర్తి నీటితో ప్రవహిస్తున్న సమయంలో అంచనాలు వేయకుండా ఎవరు ప్రయాణించవద్దని అలా ప్రయాణించిన వారికి ప్రమాదం పొంచి ఉందని స్థానికులు తెలియజేస్తున్నారు.

పునరావాసాలకు గిరిజనులు తరలింపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ కారణంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి గిరిజనులు హాలో వర్షాలకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా అక్కడ పరిస్థితులను స్థానిక మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ అక్కడ పరిస్థితిని పరిశీలించి వారికి పునరావాసంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు తరలించారు. మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

జలదంకిలో జడివాన

ప్రజాశక్తి-జలదంకి : మొంథా తుపాన్ ప్రభావంతో మండలంలో మంగళవారం జడివాన కురిసింది. తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో మండలంలోని వాగులు వంకలు నిండి ప్రవహిస్తున్నాయి. జలదంకి తిమ్మసముద్రం మార్గంలో గోపనపాలెం వద్ద ఉళ్ళవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దాంతో ఈ మార్గంలో రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఈ మార్గంలో రాకపోకలను సాగించకుండా ఉండేందుకు జలదంకి ఎస్ఐ హరిబాబు, కానిస్టేబుల్ సురేష్‌లను ఎస్ఐ లతీఫున్నీసా బందోబస్తుగా ఏర్పాటు చేశారు. అలాగే చామదల వద్ద రేళ్ళ వాగు, కమ్మవారిపాలెం వద్ద ఉప్పు వాగు, సోమవరపాడు కృష్ణపాడు మధ్య సోమవరపాడు చెరువు కలూజు, చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చెందిన వరదనీరు చిన్నక్రాక కలుజు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రజా ఉధృతి అధికారం ఉన్నప్పటికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మార్గాల్లో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు.

వర్షపునీరు తొలగింపు

ప్రజాశక్తి-ఉదయగిరి : తుపాన్ రక్షణ చర్యల్లో భాగంగా పట్టణంలో సర్పంచ్ పామూలూరు సామ్రాజ్యం, ఉప సర్పంచ్ షేక్ ముత్తాజ హుస్సేన్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి షేక్.కరీముల్లా వర్షపు నీరు తొలగింపు చర్యలను ముమ్మరంగా చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం స్థానిక మంగళిపేట, సినిమా హాల్ వీధి, గండిపాలెం రోడ్, ఎంపిడిఒ ఆఫీస్, ఉదయంతీయపాలెం, ఖాన్‌సా వలీ దర్గా కాలువ, కోళ్ల వీధి, ప్రగతి కాలేజ్ దగ్గర, బిట్-3 సచివాలయం, గొల్లపాలెం పలు వీధుల్లో వర్షం కారణంగా నిలుచున్న వర్షపు నీటిని జెసిబితో తొలగించారు. విరిగిన చెట్లను రోడ్లకు అడ్డంగా ఉన్న కంప చెట్లను వెంటనే తొలగించడంపై పట్టణ ప్రజలు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పెన్నా మస్తాన్, ఎంపిటిసి తిరుపతయ్య, మాజీ వర్క్‌ఫోర్ట్ డైరెక్టర్ గడియాల్లీ ఎస్దాని, వార్డ్ మెంబర్ సుభాని జాబీ, వార్డ్‌మెంబర్ నాసర్, గొల్లపాలెం రమణ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తీరంలో విద్యుత్ అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం తుమ్మలపెంట తీర ప్రాంతంలో మంగళవారం సిజిఎం రమాదేవి, జి.ఎం.విజయన్ తదితర విద్యుత్ శాఖ అధికారులు తుపాన్ సందర్భంగా సబ్ స్టేషన్లను పరిశీలించారు. మొంథా తుపాను ప్రభావంతో తలెత్తిన విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని తమ సిబ్బందికి సూచించారు. ముందుగా కావలి ఎపిఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎస్.బెనర్జీ, డి.ఇ.ఇ. రవికుమార్ రెడ్డి, రూరల్ ఎఇ సిహెచ్.శ్రీనివాసులు రెడ్డితో తుపాను సహాయక చర్యల గురించి సమీక్ష జరిపారు.

గిరిజనుల ఇళ్లల్లోకి వర్షపునీరు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని అనుమసముద్రం గ్రామ పంచాయతీలోని ఎస్‌టి కాలనీలో నివాసముంటున్న గిరిజనుల ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. ఈ సందర్భంగా అక్కడ నివసించే కాలనీవాసులు మాట్లాడుతూ చిన్నపాటి వర్షం కురిసిన ఇక్కడ అంతా నీరు వస్తుందని, నూతనంగా ఇల్లు నిర్మించుకోవడానికి తమకు స్థోమత లేదని ఉదయం నుండి భోజనం కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని సంబంధిత ఫోన్ కాల్ ద్వారా తహశీల్దార్ కె.అనిల్‌కుమార్‌కు తెలియజేయడంతో ఆయన సిబ్బందిని పంపించి అక్కడ నివసించే వారిని పునరావాస కేంద్రంలోకి పంపినట్లు తెలిపారు.

తుపాన్ ప్రభావంతో అస్తవ్యస్తం

ప్రజాశక్తి-విడవలూరు : తుపాన్ ప్రభావంతో మండలంలోని ఊటుకూరు గ్రామంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అసలే పగలు రాత్రి కరెంటు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగేందుకు నీరు కాని కనీసం రోడ్డు అలుమమై అస్తవ్యస్తంగా తయారయ్యాయి. సెల్ ఫోన్లు సైతం కరెంటు ఛార్జింగ్ లేక మూగబోయాయి. ఎడతెరిపిలేని వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుపాన్ ప్రభావంతో చెట్లు నేలకొరిగాయి. కరెంటు కష్టాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

గొర్రెల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : వర్షాకాలంలో గొర్రెలు, మేకలు నీలినాలుక, పారుడు, ముసర వల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మర్రిపాడు పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జయచంద్ర మంగళవారం మర్రిపాడులో గొర్రెలను పరిశీలించి వారికి సూచనలు చేశారు. ఆయనవెంట పశువైద్య సిబ్బంది ఉన్నారు.

మర్రిపాడులో కుండపోత వర్షం

ప్రజాశక్తి-మర్రిపాడు : మొంథా తుపాన్ ప్రభావంతో మండలవ్యాప్తంగా సోమవారం రాత్రి నుండి ఎడ తెరిపి లేకుండా వర్షం పడుతుంది. దాంతో గ్రామాలలోని వీధుల్లో నీళ్లు ప్రవహిస్తున్నాయి. మంగళవారం ఉదయం నుండి ఈదురు గాలులు వీస్తున్నాయి. వాగులు, వంకలు ఉధృతం గా ప్రవహిస్తున్నాయి. రెవెన్యూ, పోలీస్, సచివాలయ సిబ్బంది ఆయా పంచాయతీల్లో కట్టుదిట్టమైన భద్రతలు చేస్తున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు వద్దకు ప్రజలు వెళ్లకుండా, రవాణా నిలిపివేశారు. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.

నిరుపయోగంగా షాపింగ్ కాంప్లెక్స్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని ఎఎస్‌పేట గ్రామంలో ఆత్మకూరు బస్టాండ్ నుంచి కొంచెం దూరంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ మురికి వాడలాగా నిరుపయోగంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల క్రితం ఎస్‌సి కార్పొరేషన్ వారు షెడ్యూల్ కులాల వారికి వ్యాపార నిమిత్తం ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా మారిందని అదేవిధంగా ఆ కార్పొరేషన్ గదులకు ఆనుకుని ఉన్న స్థలం మొత్తం, మురికి నీటితో ఓ మురికి వాడలాగా దర్శనమిస్తుందని తెలిపారు. ఈ ప్రాంతం

మురికి నీటితో నిరుపయోగంగా షాపింగ్ కాంప్లెక్స్, చుట్టూ ఉన్న స్థలం

ముఖ్యంగా జనావాసాల మధ్యలో, గ్రామ సచివాలయాలు, పశువుల ఆసుపత్రి, గ్రంథాలయం, పోలీస్ స్టేషన్, అదేవిధంగా పోలీసు క్వార్టర్ ఉండడం గమనార్హం. ఈ ప్రాంతంలో నివసించేవారు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు వచ్చే ఈ మాసంలో ఇలా మురికివాడ లాగా ఈ ప్రదేశం ఉంటే, దాని గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి సంబంధించి ఇటీవల ఆర్‌డిఒకు కూడా పలుమార్లు మీడియా మిత్రులు తెలియజేశారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా రాత్రి సమయాల్లో విష సర్పాలు సైతం కొలువై ఉన్నాయని ఇకనైనా ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గమనించి ఈ సమస్యను, ఈ స్థలం ఎలాంటి భూకబ్జాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని పలువురు నాయకులు సైతం ఆవేదనను వెలిబుచ్చారు.

ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి సహాయక చర్యలు

ప్రజాశక్తి-కావలి

మొంథా తుపాన్ నేపథ్యంలో కావలి ఎం.ఎల్.ఎ. కావ్య కృష్ణారెడ్డి మంగళవారం పట్టణం 36వ వార్డు పెంకులు మున్సిపల్ ప్రైమరీ స్కూల్ పునరావాస కేంద్రాల్లో ఉన్న 70మంది ప్రజలను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి భోజనం పంపిణీ చేశారు. కేంద్రాల్లో వసతులు ఎలా ఉన్నాయి.. ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకు న్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ జాగ్రత్తలు తీసుకుంటామని, తుపాన్ వెళ్లే వరకు ఇక్కడే ఉండాలని వారికి సూచించారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఎ సూచించారు. జోరు వానలో అధికారులతో కలిసి, కావలి పెద్ద చెరువును పరిశీలించారు. కావలి తహశీల్దారు కార్యాలయం

ఆహారపొట్లాలు అందజేస్తున్న ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి

ఎదురుగా రోడ్డుపై భారీచెట్టు కూలి ప్రయాణా లకు అంతరాయం కలగడంతో ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి హుటాహుటిన అక్కడకు చేరుకుని, అధికార యంత్రాంగం సహకారంతో చెట్టును తొలగించారు. ఆయనవెంట అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అస్మా

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా ఆత్మకూరు మున్సిపాలిటీలోని బిసి బాలికల గురుకుల హాస్టల్‌ను యుపిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులను ఆరోగ్య స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు గానీ, ఏ ఇతర వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిఆర్‌జిసి స్టాఫ్ నర్స్‌కు, బిసి హాస్టల్ స్టాఫ్ నర్స్‌కు, ఎఎన్‌ఎంకు, ఆశాలకు తకచూచనలో సలహాలు ఇచ్చారు. విద్యార్థులను తక్షణమే డిహెచ్ ఆత్మకూరుకు పంపాలని సూచించారు. వంటశాలను పరిశీలించారు. వంట చేసేవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. తాజాగా ఉన్న కూరగాయలను ఉపయోగించాలని నిల్వ ఉన్న, కుళ్లిపోయిన కూరగాయలు వేయరాదని సూచించారు. వేడిగా తాజాగా ఉన్న ఆహార పదార్థాలు భుజించాలని సూచించారు. వంటగది శుభ్రంగా ఉంచాలని ఈగలు, దోమలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం వసతి గృహాన్ని పరిశీలించి కిటికీలకు మెస్సులు తప్పక ఉండాలని తెలియజేశారు. ఆర్‌ఓ వాటర్ గానీ కాచి చల్లార్చిన నీటిని గానీ విద్యార్థులకు ఇవ్వాలని ప్రిన్సిపల్‌కు తెలియజేశారు. రాత్రి సమయంలో కరెంటు పోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తీవ్ర అస్తవ్యస్తతకు గురైన విద్యార్థులను వెంటనే 108ద్వారా జిల్లా వైద్యశాలకు పంపించారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ ఎస్.సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ జి.రవీంద్రారెడ్డి, ఎపిఆర్‌జిఎస్ స్కూల్ ప్రిన్సిపల్ రూతు, బిసి బాలికల హాస్టల్ ప్రిన్సిపల్ బి.రమ్య, స్టాఫ్‌నర్స్ చంద్రకళ, అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

సహాయక శిబిరాల్లో పరిశీలన

ప్రజాశక్తి-కావలి : కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ మంగళవారం కావలి పట్టణంలోని తుపాను సహాయక శిబిరాలను సందర్శించారు. భారీ వర్షాలు, తుపాను సందర్భంగా ఏర్పాటు చేసిన రిలీఫ్ సెంటర్‌లను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సహాయ సహకారాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, రామ్మూర్తిపేటలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల బుడంగుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో కేంద్రాలలో ఏర్పాటు చేసిన తుపాను రిలీఫ్ సెంటర్లను తనిఖీ చేశారు ఈ తనిఖీలు సందర్భంగా ఆర్‌డిఒ ప్రతి కేంద్రంలోని ప్రజలతో మాట్లాడారు. తాగునీరు విద్యుత్ సదుపాయాల భృత గురించి విచారించారు. అంతేకాక ఆహార సరఫరా వైద్య సేవలు శానిటైజేషన్, భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను సమీక్షించారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రాల బాధ్యులైన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ డి.ఇ.

వివరాలు తెలుసుకుంటున్న ఆర్‌డిఒ సన్నీవంశీకృష్ణ

సాయిరాం, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. కాగా మంగళవారం 8:30 నుండి 1 వరకు కావలి డివిజన్లోని 9 మండలాలలో మొత్తం 52.9 నాలుగు మిల్లీమీటర్ల మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. సరాసరి వర్షపాతం 52.9 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. కాగా డివిజన్లోని కలిగిరిలో 40.8, దుత్తలూరులో 24.8, జలదంకిలో 52.6, కావలిలో 63.2, అల్లూరు 54.8, దగదర్తిలో 69.8, కొడవలూ రులో 65.4, విడవలూరులో 64.6, వింజమూరులో 41.0, బోగోలులో 52.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆర్‌డిఒ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

మాట్లాడుతున్న కమిషనర్ శ్రావణ్‌కుమార్

తుపాన్‌లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-కావలి : మొంథా తుపాను నేపథ్యంలో మంగళవారం కావలి పురపాలక సంఘం కమిషనరు జి.శ్రావణ్‌కుమార్ కావలి పురపాలక సంఘం పరిధిలోని వైకుంఠపురంలోని రెండు పునరావాస కేంద్రాలను సందర్శించారు. అన్నపగుంట నందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకునేందుకు పురపాలక సంఘం సిబ్బందిని నియమించి, తగు చర్యలకు ఆదేశాలిచ్చారు.

విద్యుత్‌శాఖ అప్రమత్తం

ప్రజాశక్తి-సంగం : మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా సంగం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎఇ మన్మధరావు సిబ్బందితో అప్రమత్తంగా ఉన్నారు. మండలంలో ఎక్కడైనా ఎటువంటి ఇబ్బందులు జరిగినా విద్యుత్ సామగ్రితో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలు ఇళ్ల వద్దనే ఉండి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇబ్బందులు వస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

రహదారులు జలమయం

ప్రజాశక్తి-సంగం : సంగం మండలంలో తుపాన్ నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు గాంధీజన సంఘం గ్రామంలోని లోతట్టు ప్రాంతాలలోని రహదారులు వర్షపు నీటితో జలమయమయ్యాయి. గ్రామంలోని రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో ఆ ప్రాంత వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదే వర్షం కొనసాగితే ఇళ్లలోకి వర్షపు నీరు చేరతాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి వర్షపు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దాసరి రాముకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి : ప్రముఖ కాపు ఉద్యమ నాయకుడు దాసరి రాము కుమార్తె శేషశాయి ప్రియాంక అకాల మరణం వల్ల శోకసముద్రంలో ఉన్న తనను గుంటూరులో వారి నివసంలో మంగళవారం పరామర్శించి, ప్రియాంకు స్టేట్ ఇంటలెక్చువల్స్ ఫొరం ప్రధాన కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు నివాళులర్పించారు. ఆయనతో పాటు కదిరి వందిత్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణికి ఎంపిడిఒ ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌టి కాలనీకి చెందిన తలపాల సుబ్బమ్మ గర్భిణికి మంగళవారం ఎంపిడిఒ బి.శ్రీనివాసులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొత్తపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన తాళ్లపాక సుబ్బమ్మ భర్త యోబు ఆమెకు 9వ నెల డెలివరీ డేట్ 29 కాగా తుపాన్ కారణంగా ఆమె ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉదయగిరి ప్రభుత్వ సిహెచ్‌సికి తరలించారు.

ఇళ్లల్లోకి మురుగు నీరు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ మాస్టర్ స్కూల్ – అడ్వకేట్ సునీల్ ఇంటికి మధ్యన ఉన్న మేజర్ పంచాయతీ కాలువను కొందరు వారి స్వలాభం కోసం మట్టితో పూడ్చివేయడంతో అటుగా పోవాల్సిన మురుగునీరు, దాంతో పాటు చెత్తాచెదారం కాలువ పక్కన ఉన్న ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. విశ్వనాథరావుపేట పంచాయతీ అధికారులు స్పందించి కాలువలోని మట్టి పూడికను తీసివేస్తే మురికి నీరు కాలువల ద్వారా చెరువులోకి వెళ్లిపోతాయని గ్రామస్తులు తెలిపారు. అసలే వర్షాకాలం కావడంతో ఇళ్లల్లోకి దోమలు, పురుగులు వస్తున్నాయని అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కూరగాయలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఇర్లపాడు ఎస్‌సి కాలనీలో అయ్యప్ప పంచగిరీశ భక్త సమాజం, ఇర్లపాడు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పేదలకు కూరగాయలను మంగళవారం తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. తుపాన్ ప్రభావంతో వర్షాలు పడుతుండడంతో కూలి పనులు లేక అల్లాడుతున్నారని గమనించిన యూత్ ఫోర్స్ సభ్యులు 50 కుటుంబాలకు కూరగాయలను పంపిణీ చేశారు. పేదలకు సేవ చేయడమే తమ కర్తవ్యమన్నారు.

సీతమ్మ చెరువుకు గండి..

ప్రజాశక్తి-బిట్రగుంట

సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో బోగోలు పంచాయతీలోని బేతనియపేట గ్రామం సీతమ్మ చెరువు రెండు దగ్గర తెగి పోవడంతో చెరువులోని వర్షపు నీరు బేతానియపేట గ్రామంలోకి రావడంతో బోగోలు యూనిట్ ఇన్‌ఛార్జ్, టిడిపి నాయకులు గోచిపాతల సంజయ్ వెంటనే స్పందించి, కావలి శాసనసభ్యులు దగ్గుమాటి కావ్య కృష్ణారెడ్డి తెలుపడంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పంపించి జెసిబి సహాయంతో తెగిన రెండు కట్టలను మూసివేశారు. ఈ సందర్భంగా బోగోలు యూనిట్ ఇన్‌ఛార్జి గోచిపాతల సంజయ్ మాట్లాడుతూ బేతనీయపేట గ్రామంలోని సీతమ్మ చెరువు నుండి నీరు బయటకు పోయేందుకు రైల్వే పెద్ద కాలువ ద్వారా బయటకు పోవాల్సి ఉండగా కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలతో మట్టితో పూడుకపోయి ఉండడంతో

సహాయక చర్యలు చేపడుతున్న అధికారులు

సీతమ్మచెరువులోని నీరు బేతనిపేట గ్రామంలోకి వచ్చాయని తెలిపారు. బోగోలు పంచాయితీ అధికారులు దగ్గరుండి కాలువలో పేరుకుపోయిన మట్టిని వ్యర్థాలను జెసిబి సహాయంతో తొలగించామని తెలిపారు. కార్యక్రమంలో నాగులవరం వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, పులివెందల వినోద్, ఎండ్లూరు నాగేంద్ర బాబు, ఎండ్లూరి అనిల్, గోసాల విజయ్, అమర్, దీపక్, బోగోలు పంచాయతీ కార్యదర్శి రంగనాయ కులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

ప్రజాశక్తి-కావలి

పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ తీవ్రంగా బలపడే అవకాశం ఉన్నందున జిల్లాలో తీరం వెంబడి ఈదురు గాలులు, భారీ వర్షాలు కురుస్తున్నందు వల్ల మంగళ, బుధవారాల్లో నియోజకవర్గంలోని పట్టణ, గ్రామాల ప్రజలు ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని కావలి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయనొక ప్రకటన చేస్తూ పట్టణ, గ్రామాలలో ఏ సమస్య వచ్చిన ఎలాంటి విపత్తుల కుల్తోనైనా, కావలి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ఎప్పటికప్పుడు గ్రామాలలోని పరిస్థితులను తెలుసుకుంటూ, అన్నీ చెరువులు పూర్తిగా నిండి ఉన్నందున గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఎ సూచించారు. ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురాగలరని నాయకులను, కార్యకర్తలను కోరారు.

బాలుడి కుటుంబాన్ని ఆదుకుంటాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి గ్రామానికి చెందిన జయరామయ్య కుమారుడు కోనంకి తేజ (7వ తరగతి విద్యార్థి) ప్రమాదవశాత్తు వాగులో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంఘటన జరిగిన వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులు అవసరమైన తక్షణ చర్యలు చేపట్టారని, మంగళవారం పోస్టుమార్టం నివేదిక పూర్తికాగానే శాఖాపరమైన నివేదిక ప్రభుత్వానికి పంపవలసినదిగా జిల్లా అధికార యంత్రాంగానికి మంత్రి ఆనం ఆదేశించారు.

పునరావాస కేంద్రంకు 72మంది తరలింపు

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు తహశీల్దార్ ఎల్.రామ్మోహన్, ఎంపిడిఒ బి.శ్రీనివాసులు బిజ్జంపల్లి పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటుచేసి 72 మందిని సురక్షితంగా అక్కడికి తరలించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని బిజ్జంపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో మొంథా తుపాన్ కారణంగా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పునరావాస కేంద్రాలను ఏర్పాటు

ఆహారం వడ్డిస్తున్న దృశ్యం

చేయడంతో పాటు కొత్తపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన 25మంది పిల్లలను 22మంది మహిళలను 25మంది మగవారిని సురక్షతంగా అక్కడికి వారిని తరలించారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కడక్కుండా ఆరోగ్య సమస్యలు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. అనంతరం పునరావాస కేంద్రంలో ఉన్న వారికి భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, కార్యదర్శి చిన్న బాబు, విఆర్‌ఒ చెన్న కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా సహాయక చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నియోజకవర్గం 11వ డివిజన్‌లో మొంథా తుపాన్ తీవ్రత ఎక్కువ ఉండడంతో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు 11వ డివిజన్ కార్పొరేటర్ గోతం.అరుణ బాలకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు డివిజన్‌లోని గవర్నమెంట్ స్కూల్ దగ్గర ఆర్చ్ పల్లిపాలెం తదితర ప్రాంతాల్లో జోరువాన సైతం లెక్కచేయకుండా ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం ప్రజల ఇబ్బందులు తెలుసు

పంటకాలువల్లో చెత్త తొలగిస్తున్న దృశ్యం

కోవడానికి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. పంట కాలువలు పరిశీలించారు. కాలువ చెత్త వల్ల బ్లాక్ కావడంతో పల్లిపాలెం నేషనల్ హైవే దగ్గర జెసిబి సహాయంతో చెత్తను తొలగించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమను సంప్రదించాలని కోరారు. తుపాన్ కారణంగా నివసిస్తున్న ఇల్లు లేదా ప్రజలకు ఏదైనా సమస్యగా ఉన్న పునరావాస కేంద్రం ఎసి నగర్ మున్సిపల్ హైస్కూల్ టమల్లెల సంజీవయ్య స్కూల్‌ను ఏర్పాటు చేశారు. డివిజన్‌లో తుపాను వల్ల నీళ్లు గానీ ఇతర ఎలాంటి సమస్యలు వస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దశయ్య, భాస్కర్‌రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాలేపాటికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సలహాదారుడు, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి పొలిటికల్ మేనేజర్ నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు మాలేపాటి చైతన్యకు సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్, టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి మంగళ వారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజా సేవకుడైన కాకర్ల సురేష్‌కు తలలో నాలుకల సలహాలు సూచనలు అందించే మాలేపాటి చైతన్య సేవలు అభినందనీయమని కొనియాడారు. సమస్యలను గుర్తించడమే గాక వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్తారన్నారు. అలాగే ఈ నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఏవైనా ప్రమాదాలు జరిగితే వారికి వెన్నుదన్నుగా నిలిచి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఎంఎల్‌ఎ ద్వారా చేయిస్తారన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలకు ఏవైనా సమస్యలు వస్తే వారికి అండగా ఉంటారన్నారు. ఎక్కడ సమస్య తలెత్తిన ఆయా ప్రాంతాల్లోని పార్టీ క్యాడర్ను ఉత్తేజపరిచి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఎంఎల్‌ఎ పేరు ప్రతిష్టకు భంగం కలగకుండా పార్టీ పటిష్టతకు నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు అందిస్తూ అందరితో కలివిడిగా నడుచుకుంటార న్నారు. ఒక ఎంఎల్‌ఎ సలహాదారుడులా కాకుండా సామాన్యు డిగా అటు అధికారుల తోనూ ఇటు ప్రజలతోనూ మెలుగు తారని కొనియాడారు. ప్రతి విషయంలోనూ ఓర్పు సహనాల తో మెలిగే మలేపాటి చైతన్య మరింతగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పులుగుంట తెలియజేశారు. మాలేపాటి చైతన్య జన్మదినాన్ని పురస్కరించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

బిసిలు రాజకీయంగా ఎదగాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో ట్రంక్ రోడ్డులోని హీరో షోరూం పక్కన ఉన్న ఈడెన్ ఫంక్షన్ హాల్‌లో బిసి ఐక్యత భవన్ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంను బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి రాధాకృష్ణయ్య

రావు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని వరప్రసాద రావు, ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధరావుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్‌సి భూదాటి రాధాకృష్ణయ్య, కావలి మండల సీనియర్ టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్, నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పద్మశాలి జిల్లా అధ్యక్షుడు బాలాజీ, కోవూరు నియోజకవర్గ బిసి వైపి ఇంచార్జ్ గోపాల్, పద్మశాలి ఉపాధ్యక్షుడు రామయ్య, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి బూదాటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ బిసిలలో చైతన్యం రావాలని, రాజకీయంగా ఎదగాలని, ఒకరిపై ఆధారపడకుండా ఉన్నత పదవులు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సోదరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పునరావస కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి :

మండలం లోని అనంతపురం గ్రామం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కావలి ఆర్‌డిఒ వంశీ

కృష్ణ మంగళవారం పరిశీలించారు. తహశీల్దార్ పి.కృష్ణను మండల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెద్దపుత్తేడు, దగదర్తి, ఉలవపాళ్ల, ధర్మవరం, తురిమెళ్ళ, తడికలూరు తదితర గ్రామాల్లో పునరావస్త కేంద్రాల్లోని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల్లో చిన్నపిల్లలు పెద్దలు కలిసి మొత్తం 327 మంది ఉన్నారు. మండలంలో ఎక్కడా కూడా ఇబ్బందులు లేవని వివరించారు. ఎంపిడిఒ వెంకటే శ్వర్లు, ఆర్‌డబ్ల్యుసి ఎఇ రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి విఆర్‌ఒ విఆర్‌ఎలు నాయ కులు కొండయ్య, హరిబాబు, సర్పంచి, విఆర్‌ఎ సురేష్, సీనయ్య, తదితరులు ఉన్నారు.

మహారాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO: 68 OF 2023
O.S.NO: 105 OF 2019

ఉప్పు చెంచయ్య ... DHR
Vs
కుమ్మూరు శీనయ్య ... JDR

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు లోని DHR తన డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను JDR తాలూకు ఈ క్రింద కనపర్చిన స్థిరాస్తిని పై కోర్టులో తేది: 09-12-2025న ఉదయం 10.30 గం॥లకు వేలం వేయబడును.

SCHEDULE

Item No: 1 :- SPSR Nellore District, Gudur Registration District, Gudur Sub-Registration, Manubolu Mandal, Guruvindapudi Village, Ac.0-48 cents in S.No.135-2, wet land (Compact block) totalling Ac.4-98 cents and within the following boundaries: **East:** land of Kummuru Venkata Narasaiah & Kummuru Ramanamma; **South:** Land of Booduru Rajendra; **West:** Land of Isanaka Janardhana Reddy; **North:** Land of Uppu Ramaiah.

Item No: 2 :- SPSR Nellore District, Gudur Registration District, Gudur Sub-Registration, Manubolu Mandal, Guruvindapudi Village, Ac.1-60 cents in S.No.133, wet land (Compact block) totalling Ac.4-98 cents and within the following boundaries: **East:** land of Kummuru Venkata Narasaiah & Kummuru Ramanamma; **South:** Land of Peta Gopal to some extent and Chembeti Dasireddy to some extent; **West:** Land of Chembeti Dasireddy to some extent and Irrigation channel to some extent; **North:** Land of Kummuru Subbaiah.

DHA విలువ రూ. 10,00,000-00
అమీన విలువ రూ. 27,30,000-00,
Market Value Rs.21,84,000-00

ఇట్లు: వై.అరవింద్,
DHR తరపున న్యాయవాది, గూడూరు.

IN THE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM - HON'BLE VIII ADDL. DISTRICT JUDGE :: R.R. DISTRICT AT L.B. NAGAR
O.P. No. 331/2019

Between :
1) Kadari Parvathalu and others ... Petitioners
And
1) Yesu Venkatesan and others ... Respondents

NOTICE

R1. Yesu Venkatesan S/o Yesu, Aged: about 40 years, R/o Old No. 340, Anna Street Vadakari Post, Chennai, Tamilnadu-600052, Presently R/o (H. No. 4-79, Kodandaramapuram, Nellore, Nellore Rural & District, A.P.) (Owner of lorry bearing No. AP 16 TV 1661)
(Engine No. DWH292583, Chassis No. DWE545206)

Please take notice that the above named claim petitioner is filed the above MVOP for claiming of compensation on account of Injuries sustained by him in a accident against you and the case is posted to 07-11-2025 for you appearance and objection if any therefore you are hereby informed to be present 07-11-2025 at 10-30 A.M. before above said Hon'ble court in person or through your counsil failing which the matter will be decided ex-party.

// By orders of the Hon'ble Court//
Vangaru Neelakanteswara Rao, Advocate,
Venkateswara Colony, Gurramguda, Saroor Nagar, Hyderabad.
Cell : 99486 18934.

తుపాన్ బాధితులకు ఆహార పొట్లాలు

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని పాటూరు గ్రామంలో తుపాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు జనసేన నాయకులు మానవత్వం చాటుకున్నారు. సొంత నిధులతో భోజనం సిద్ధం చేసి సుమారు 200 మందికి పైగా బాధితులకు పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని జనసేన మండల ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రఘు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు యాకసిరి లోక్ సాయి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తుపాన్ ప్రభావంతో గ్రామ ప్రజలు ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చల్లం శెట్టి శ్రీనివాసులు, బొమ్ము కిషోర్ యాదవ్, కత్తి వినయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు మేకపాటి సూచనలు

ప్రజాశక్తి - ఉదయగిరి:తుపాను పరిస్థితులపై నాయకులు కార్యకర్త లతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణ చర్యలు చేపట్టాలని నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మేక పాటి రాజగోపాల్ రెడ్డి ఫోన్‌లో పలు సూచనలు చేశారు. అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ నాయ కులతో ఆయన చరవాణిలో మాట్లాడుతూ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఎక్కడైనా నష్టం జరిగితే వెంటనే అధికారులకు తమకు తెలపాలని నాయకులకి తెలుపుతూ అప్రమత్తం చేస్తున్నారు. ఈ తుపాను ప్రభావం తగ్గే వరకు ఎవ్వరూ బయటకి రాకుండా చెరువులు వాగులు కుంటలు దగ్గరకు వెళ్లకుండా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులను కోరారు.

మూగజీవాన్ని రక్షించిన ఉపకార గ్రూప్

ప్రజాశక్తి-మర్రిపాడు:నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై చుంచులూరు వద్ద గుర్తు తెలియని వాహనం ఆవును ఢీకొట్టడంతో రెండు రోజులుగా వర్షంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆవుకు ఉపకార గ్రూప్ సభ్యులు స్పందించి కాపాడారు. రోడ్డుపై పడి ఉన్న ఆవును పక్కకు తరలించి సురక్షితంగా ఉంచారు. వెంటనే 1962 పశుఅంబులెన్స్ సహాయంతో ఆవును మరొక ప్రదేశానికి తరలించిపరిశీలించి కాలుపూర్తిగా విరిగి పోవడంతో వర్షాన్ని లెక్కచేయకుండా పశు వైద్యాధికారి డాక్టర్ శివ, కిరణ్ నాలుగు గంటలపాటు చికిత్స అందించి ఆవుకు ఉపశమనం కల్పించారు. జాతీయ రహదారులపై మూగజీవాలకు ప్రమాదం జరిగినా వెంటనే 1962 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని గ్రూప్‌సభ్యులు సూచించారు. ఉపకార గ్రూప్ సభ్యులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

మొంథా తుపాన్‌తో భయం..

సముద్రం అల్లకల్లోలంగా ఉన్న దృశ్యం

-ఎగసి పడుతున్న అలలు
-భయాందోళనల్లో ప్రజలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బంగాళాఖాతంలో నెలకొన్న అతి తీవ్ర తుపాన్ మొంథా మండలంలో భీభత్సాన్ని సృష్టిస్తోంది. దాంతో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఆరోగ్య, పంచాయతీ శాఖలు అప్రమత్తం అయ్యాయి. మొంథాతుపాన్ సముద్రతీర ప్రాంతాలలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. తుపాన్ ప్రభావంతో సముద్రం ముందుకు దూసుకొచ్చింది. తుపాన్ తీరానికి సమీపిస్తోన్న కొద్దీ వాతావరణం భీతావహంగా మారుతోంది. తుపాన్ ప్రభావంతో విడవకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కురుస్తున్న ఈ వర్షాలకు నిరుపేదల బతుకులు దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. జోరు వర్షాలకు నిరుపేదల జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా "రెక్కాడితేనే డొక్కాడని" కూలీల బతుకులు దుర్భరంగా మారాయి. భారీ వర్షాలకు కూలి పనులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మండలంలోని మల్లికార్జునపురం, వెంకన్నపాలెం, విలుకానిపల్లి, కోడూరు తదితర పంచాయతీల్లో గిరిజనులు, చల్లా యానాదుల కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. కూలి పనులకు వెళ్లందే పూట గడవని పరిస్థితి వీరిది. ప్రస్తుతం కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా వీరంతా కూలి పనులకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో పూట గడవడం గగనం అవుతోంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఓ పూట తిని, మరో పూట పస్తులతో కాలం వెళ్లదీస్తున్నారు. వర్షాలు నిలిచే వరకు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని గిరిజన కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. తుఫాన్ ప్రభావంతో వర్షం కుండపోతగా కురుస్తోంది. దాంతో జిల్లాలోనే అత్యధిక వర్షపాతం 93.2 మిల్లీమీటర్లు మండలంలో నమోదు అయ్యింది. దాంతో పలు లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధం ఏయ్యాయి. అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే కోడూరు పంచాయతీ తీర ప్రాంతంలో వున్న రవీంద్ర పురం నుంచి 80 మందిని తాసిల్దార్ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో తదితరులు మహాలక్ష్మీపురంలోని హైస్కూల్ లోకి తరలించారు. వేగంగా వీస్తున్న బలమైన గాలులతో పలు భారీ వక్షాలు, విద్యుత్ స్తంబాలు నేలకొరిగాయి. విస్తున్న చలి గాలులకు వద్ధులు, పిల్లలు, బాలింతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. తుఫాన్ తీరాన్ని దాటే సమయంలో అంచనాలకు అందని విధంగా బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు లేకపోలేదని చేసిన వాతావరణ శాఖ హెచ్చరికలతో సముద్ర తీర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

కోడూరు తీరంలో పెరిగిన అలల ఉధృతి :

బంగాళాఖాతంలో నెలకొన్న తుపాన్ ప్రభావం సముద్ర తీర ప్రాంతాల్లో కనిపిస్తోంది. ఈ ప్రభావంతో సముద్రం లో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. దాంతో తీర ప్రాంతాల వాసులు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారు. తుపాన్ వాతావరణం వల్ల తీర ప్రాంతాల్లో పట్టపగలే చీకట్లు అలుముకుంటున్నాయి. భారీ వర్షాలకు రోడ్లపై నీళ్లు పారుతుండడంతో వాహనాల రాకపోకలకు అంత ఏర్పడుతోంది. ఏదేమైనా మొంథా తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు నిరుపేద కూలీల జీవన విధానం దుర్భరంగా మారడం విచారకరం.

మొంథాపై ఆందోళనొద్దు

ఆహార పొట్లాలు అదజేస్తున్న ఎంఎల్ఏ సోమిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మొంథాతుపాన్ విషయంలో ఎటువంటి ఆందోళన చెందొద్దు, ఆదుకొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని చెన్నపల్లిపాళెం హైస్కూలు, చింతోపు, నరుకూరు ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాన్ ప్రభావం జిల్లాలో చాలా తీవ్రంగా ఉందన్నారు. తీరప్రాంతాలైన తోటపల్లి గూడూరు, ముత్తుకూరు తదితర మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదవుతోందని సోమిరెడ్డి చెప్పారు. ఉదయానికే జిల్లా వ్యాప్తంగా 48.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. సాయంత్రానికి మరో 100 మిల్లీమీటర్ల నమోదయ్యే అవకాశం కనిపిస్తోందని తెలిపారు. వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురుస్తోందని, రాత్రికి కూడా వర్షం కొనసాగితే మరింత రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. తుపాన్ తీవ్రత నేపథ్యంలో ఉదయమే సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్సు నిర్వహించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, కాలనీల్లో, పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సుముద్ర తీరప్రాంతంలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మెడికల్ అండ్ హెల్త్ తదితర శాఖల అధికారులందరూ అలెర్ట్ గా ఉన్నారని ప్రజలు భయాందోళనకు గురి కావద్దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, టీడీపీ నేతలతో కలిసి గిరిజనులకు బిస్కెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

సముద్ర తీరం వెంబడి పోలీస్ పహారా.

ప్రజాశక్తి-ముత్తుకూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను ప్రభావంతో ముత్తుకూరు మండల తీర ప్రాంతం వెంబడి గ్రామీణ ప్రాంతాలు హడలి పోతున్నాయి. ఈ సందర్భంగా కృష్ణపట్నం పోర్టులో తుపాన్ ప్రమాదపు హెచ్చరికను తెలియజేస్తూ అధికారులు మంగళవారం 8వ నెంబర్ జెండాను ఎగురవేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన చేశారు. దీంతో గ్రామీణ ప్రాంత వాసులు భయపడిపోయారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖల అధికారులు గిరిజన ,దళితవాడల్లో పర్యటన చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పునరావాసం కేంద్రంలోని తుపాను బాధిత కుటుంబాలకు తహశీల్దార్ స్వప్న భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ అధికారులు కొన్ని గిరిజన కుటుంబాలను పునరావాసం కేంద్రాలకు తరలించారు. పైనా పురం, నేలటూరు, కృష్ణపట్నం, కాలువ గట్టుపై నివసిస్తున్న గిరిజన కాలనీలను అధికారులు సందర్శించి ప్రభుత్వ పరమైన సాయం అందించారు. సముద్రతీరం వెంబడి పోలీస్ యంత్రాంగం జాగ్రత్త తీసుకుంది. అలలు ఉదతి ఎక్కువ కావడంతో సముద్రంలోకి ఎవరిని వెళ్లనీయకుండా పోలీస్ అధికారులు బందోబస్తు చేశారు. గిరిజన కాలనీల్లో మురుగు నీటిని బయటకు పంపే విధంగా పనులు చేయించారు. కృష్ణపట్నం తుపాన్ రక్షిత భవనంలో ఎన్ఐఎల్ కంపెనీ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-ముత్తుకూరు:తుపాను నేపథ్యంలో అదాని ఫౌండేషన్ మంగళవారం సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించింది. కృష్ణపట్నం గ్రామంలోని గిరిజన కుటుంబాలకు తమ వంతు సహకారంగా మధ్యాహ్నం వేళ భోజనం సదుపాయాన్ని కల్పించింది. ఫౌండేషన్ విజ్ఞప్తి మేరకు అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ తన చేతుల మీదుగా భోజనం ప్యాకెట్లను గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులకు గిరిజన కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. అనంతరం అధికార పార్టీ నాయకులు రాగాల మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.

భోజనాలు ఏర్పాటు చేస్తున్న నాయకులు

పునరావాస కేంద్రాలకు భోజన ఏర్పాట్లు

ప్రజాశక్తి-కొడవలూరు :మండలంలోని పునరావాస కేంద్రాలకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా భోజన ఏర్పాట్లు చేసినట్లు టిడిపి నాయకులు టి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు అధికారంతో కలిసి తుపాన్ బాధితులకు ఎలాంటి నష్టాలు కలుగకుండా గట్టి ఏర్పాటును చేస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని కొడవలూరు జెడ్పి హైస్కూలు నార్త్ రాజుపాలెం హై స్కూలు లో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షితంగా పునరావస కేంద్రాలకు తరలిస్తున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో కొడవలూరు టిడిపి నాయకులు వెంకీ, నక్క రమణయ్య, బాబి తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీరు చేరిన దృశ్యం

వర్షపు నీటితో మునిగిన గిరిజన కాలనీ

ప్రజాశక్తి-కోవూరు

:మండల పరిధిలోని పోతిరెడ్డి పాలెం చంద్రశేఖరపురం గిరిజన కాలనీ వర్షపు నీటితో మునిగి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా కాలనీ మొత్తం మడుగులా మారిపోయింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు లబోదిబోమంటున్నారు. చిన్నారులు, వృద్ధులు నీటిలో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది."ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి. నీరు వెళ్లే దారులు లేకపోవడం వల్ల మా ఇళ్లు ఎప్పుడూ మునుగుతున్నాయి. అధికారులు ఒక్కసారి వచ్చి చూస్తే చాలు మా కష్టాలు అర్థమవుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే నీటి మునగడం సమస్యను పరిష్కరించాలని, కాలనీలో డ్రెయినేజీ సదుపాయాలు కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.